విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 11 ఫిబ్రవరి 2025   8 పేజీలు

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర- రాజమండ్రి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇల్లు లేని పేదవారికి నగరాలు, పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని కేబినెట్‌లో ప్రకటించి కమిటీ వేశారని, ప్రక్రియ వేగవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు డిమాండ్ చేశారు. రాజమండ్రి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఇల్లు లేని పేదలు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అంతకుముందు పేదలు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు 1550 అర్జీలు అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించే హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో పేదలకు నగరాల్లో సెంటు స్థలం, గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు ఇళ్ల పట్టాలు ఇచ్చిందని, అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదని అన్నారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారని, ఈ మొత్తం ఏమాత్రం నిర్మాణానికి సరిపోక ఇంటి నిర్మాణం పూర్తి చేయలేకపోయారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు నగరాల్లో నగరాల్లో రెండు సెంట్లు స్థలం గ్రామాల్లో మూడు సెంట్లుతో పాటు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని ప్రకటించడం సానుకూలమైన ప్రకటన అని, కూటమి ప్రభుత్వం ఆచరణలో స్థలాల కేటాయింపులు చేసి నేడు పెరిగిన సిమెంటు, ఇటుక, ఇనుము, కంకరు, తదితర సామాగ్రి ధరల దృష్టిలో ఉంచుకొని నిర్మాణ వ్యయాన్ని 5 లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి. కొండలరావు, సహాయ కార్యదర్శి సప్ప రమణ, టౌన్ కార్యవర్గ సభ్యులు ఎస్.నౌరుజీ, పి. లావణ్య, టి. నాగేశ్వరరావు, కె. శ్రీనివాస్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి పి.త్రిమూర్తులు, కొండపర్తి రామకృష్ణ, జట్ల సంఘం అధికారబాడి దేముడు బాబు, అప్పళ్ళ నాయుడు, వెంకటరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట

చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి గృహ నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలంటూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సామర్లకోటలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మహిళలతో కలిసి భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి పెదిరెడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడకొండ మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక హామీలు ఇచ్చారని, ఇప్పటివరకు హామీలు అమలు చేయలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రతి మహిళకు ప్రతి నెల అందిస్తానన్న రూ.1500, మహిళలకు ఉచిత బస్సు, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం, రైతులకు రైతు భరోసాలు తదితర హామీలతో పాటు పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఇస్తానన్న నివాస స్థలాలు ఇచ్చి వారికి రూ.లక్షలు ఆర్థిక సహాయం చేసి నివాసగృహం ఏర్పాటు చేసుకునేలా చూడాలని డిమాండ్ చేశారు. పెదిరెడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ

నాయకులు మడగల రమణ, పెదిరెడ్ల అర్జున్ రావు, సప్త సూరిబాబు, అడపా చిట్టి బాబు, లక్ష్మీనారా యణ, అధిక సంఖ్యలో మహిళలు ఈ ధర్నా కార్యక్ర మంలో పాల్గొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ పద్మజకు వినతి పత్రాలు అందజేసి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు.

హాకీ టోర్నమెంట్‌కు చురుగ్గా ఏర్పాట్లు

విశాలాంధ్ర - కాకినాడ : 2024-25 ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ పురుషులు, మహిళల టోర్నమెంట్‌ను కాకి నాడలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలోని ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్ వేదికగా నిర్వహిం చేందుకు సన్నాహక ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ కల్చరల్ అండ్ స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 28వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. ఈ జాతీయ స్థాయి క్రీడా పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆతిథ్యం ఇస్తుండగా, కాకినాడ జిల్లా యంత్రాంగం ఇందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తోంది. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, రీజనల్ స్పోర్ట్ బోర్డుల ▶మిగతా 2లో..

ప్రచార జోరు

- మండలి స్థానంపై నేతల కన్ను
- ఆత్మీయ సమ్మేళనాలు, సమావేశాలు
- ఎమ్మెల్సీ బరిలో రాజశేఖర్, రాఘవులు
- పట్టభద్ర ఎన్నికల నుంచి తప్పుకున్న వైసీపీ

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. టిడిపి, జనసేన, బిజెపి కూటమి బలపరిచిన పేరాబత్తుల రాజశేఖర్, ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) బలపరిచిన డివి రాఘవులు ప్రధాన ప్రత్యర్థులుగా బరిలో ఉన్నారు. వీరిద్దరూ ప్రచారంలో జోరు పెంచారు. ఆత్మీయ సమ్మేళనాలు, సమావేశాలతో దూసుకుపోతున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాకు చెందిన వీరిద్దరి మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. బరి నుంచి వైసీపీ తప్పుకున్నా ఎన్నిక పోటా పోటీగా జరిగే అవకాశం ఉంది. కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్, డివి రాఘవులు ఓటర్లను ఆకట్టుకునేందుకు పావులు కదుపు తున్నారు. రాజశేఖర్‌కి కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాఘవులుకు ఉద్యోగులు, ఉపాధ్యాయ యూనియన్లు అండగా ఉన్నాయి. ఇద్దరికీ పట్టభద్రులతో సత్సంబంధాలు ఉన్నాయి. ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కూటమి నేతలు భారీ మెజారిటీతో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఓటర్లను ప్రత్యేకంగా కలిసి రాజశేఖర్ కి మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.

నేటితో నామినేషన్లు సమాప్తం

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల నామినేషన్లు సోమవారంతో ముగిసింది. ఈనెల 3 నుంచి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం ▶మిగతా 2లో..

అంతర్రాష్ట్ర నేరస్థుల అరెస్టు

251 గ్రాముల బంగారం, 13 కేజీల వెండి స్వాధీనం

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు :ఎంతో చాకచక్యంగా పదుల సంఖ్యలో దోపిడీలు చేసిన ఇరువురు కరుడుగట్టిన నేరస్తులను ఏలూరు జిల్లా పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.23 లక్షల రూపాయలు విలువ కలిగిన 251 గ్రాముల బంగారు ఆభరణాలు, 13 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సోమవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పి ఎన్.సూర్య చంద్రరావుతో కలిసి ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ నిందితుల వివరాలు వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం గ్రామానికి చెందిన వెంపల చంటి, హైదరాబాద్‌కు చెందిన కోసూరి శ్రీనివాసరావు కలిసి ద్విచక్ర వాహనంపై రాత్రిపూట కలియ తిరుగుతూ తాళం వేసిన ఇళ్లు గుర్తించి, ఇనుపరాడ్‌తో తాళాలు పగలగొట్టి దొంగతనం చేసేవారు. ఇలా చోరీ చేసిన ఆభరణాలను పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణానికి చెందిన సాకా మాణ్రాజు, ఎ. ప్రకాష్, పోతుల అమ్మిరాజు, గోగులమండ సాల్మన్ రాజుకు ఇవ్వడంతో వారు ఆ దొంగిలించిన వస్తువులను విక్రయించడం లేదా తాకట్టు పెట్టడం ద్వారా వచ్చే

సొమ్మును అందరూ పంచుకొని జల్సాలు చేసేవారు. ఈ తరుణంలోనే చంటిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 105 కేసులు, తెలంగాణ రాష్ట్రంలో ▶మిగతా 2లో..

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు వెంటనే పనులు కల్పించాలని బొర్రంపాలెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గుండె పాండురంగ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బొర్రంపాలెం గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు జరిగి దాదాపుగా 6 నెలలు కావస్తుంద న్నారు. అప్పటినుండి పనులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నార న్నారు. గత బుధవారం కొద్ది మందితో ఉపాధి మేట్ తో పనిని మొదలు పెట్టారని మరుసటి రోజు నుండి పని లేదని చెబుతున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నాటికల్ల ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి అన్నారు. అధికారుల అలసత్వంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కొన్ని గ్రామాల్లో ఇప్పటికే పనులు జరుగుతున్నని, బొర్రంపాలెం గ్రామంలో పనులు ఎందుకు జరగటం లేదని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మండలంలో గ్రామ ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆయన కోరారు.

ఉండిలో బేటి బచావో... బేటి పడావో

విశాలాంధ్ర- ఉండి : ఐసిడిఎస్ ఆకివీడు ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఉండిలోని మూడు సెక్టార్ల పరిధిలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఆకివీడు ప్రాజెక్టు అధికారి సిడిపిఒ వాణి విజయ రత్నం

హాజరయ్యారు. భేటీ బచావో బేటి పడావో ఆడపిల్లలను రక్షించు, ఆడపిల్లలను చదివించు అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానిక అంగన్వాడీ కేంద్రం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు విద్యార్థుల చేత సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్లలను చదివించాలి, ఆడపిల్లలను రక్షిం చాలి, బాల్యవివాహాలు నివారించాలి, బాలల అక్రమ నివారణ అరికట్టాలి, పిసిపిఎన్‌టి చట్టం అమలు చేయాలి, అని అంగన్వాడీ టీచర్స్, బాల, బాలికలు పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా సిడిపిఒ వాణి విజయ రత్నం మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆడపిల్లల పట్ల వివక్ష చూపరాదన్నారు. ఈ కార్యక్రమంలో మూడు సెక్టర్ల సూపర్వైజర్లు సూర్యకుమారి, మేరీ, బాల కుమారి, అంగన్వాడి టీచర్స్ చైతన్య, విజయ, కుసుమ, నాగమణి, వెంకటలక్ష్మి, జ్యోతి, అరుణ్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగు నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-టి నరసాపురం: నులి పురుగు నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ ఫణీంద్ర బాబు తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు నులి పురుగు మాత్రలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫణీంద్రబాబు మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవటం

వలన పిల్లల్లో ఏకాగ్రత , ఎదుగుదల, రక్తహీనత, ఆకలి మందగించటం వంటి సమస్యలనుండి ఉపశమనం కలుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు 1 నుండి 19 సంవత్సర వయస్సు గల తమ పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు టి.రామ్మూర్తి, ఎస్. కళ్యాణి ప్రధానోపాధ్యాయులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఎఎన్ఎంలు ,ఆశావర్కర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

విశాలాంధ్ర - కలిదిండి: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అనారోగ్యాల బారిన పడకుండా జీవించవచ్చునని మూలలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి షేక్ నషీరన్ తెలిపారు. సోమవారం మండలంలోని మూలలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని మూలలంక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నులిపురుగుల వలన కలిగే అనారోగ్యాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

పొలాలు రీ సర్వే

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలం తల్లాపురం గ్రామంలో పంట పొలాలను సోమవారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఈ సర్వే చేస్తున్నారు. మండల సర్వేయర్ వారి టీమ్ సభ్యులు సర్వే పనులు తప్పులు తడకలు లేకుండా చేస్తున్న రీ సర్వేను తల్లాపురం గ్రామ సర్పంచి పసుపులేటి నరసింహారావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ, సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు (1వ పేజీ తరువాయి)

6 కేసులు నమోదవ్వగా, శ్రీనివాసరావుపై తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో 20 కేసులు నమోదై ఉన్నాయి. ఏలూరు, కాకినాడ, గుంటూరు, భీమవరం, హైదరాబాదు, ఖమ్మం సహా వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ శివ కిషోర్ ఆదేశాల మేరకు డిఎస్పి శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో ఏలూరు త్రీ టౌన్ సిఐ వి.కోటేశ్వరరావు, తెలుగు కైకలూరు సీఐ పి.కృష్ణ, సిసిఎస్ సిఐ సిహెచ్.రాజశేఖర్, ఏలూరు త్రీ టౌన్ ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి నింది తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా హనుమాన్ నగర్ బ్రిడ్జి వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న చంటి, శ్రీనివాసరావులను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం వెలుగు చూసింది. దీంతో త్రీ టౌన్ పోలీసులు చంటి, శ్రీనివాసరావులతో పాటు ఏలూరు నగరంలోని కొత్తూరు, ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న రిసీవర్లు మార్రాజు, ప్రకాష్, సాల్మన్ రాజులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.23 లక్షల రూపాయలు విలువ కలిగిన 251 గ్రాముల బంగారు ఆభరణాలు, 13 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు నేరానికి వినియోగించిన ఒక ద్విచక్ర వాహనాన్ని సైతం స్వాధీన పరచుకున్నారు. ఎంతో చాకచక్యంగా నిందితులను అరెస్టు చేసి చోరీసొత్తును రికవరీ చేసినందుకు గాను సిఐలు కోటేశ్వరరావు, కృష్ణ, రాజశేఖర్, ఎస్ఐలు ప్రసాద్, వెంకట్ కుమార్, ఏఎస్ఐ పూర్ణచంద్రరావు, రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఓం ప్రకాష్, సిబ్బందిని ఎస్పి కిషోర్ అభినందించారు.

ప్రచార జోరు (1వ పేజీ తరువాయి)

జారీచేసిన షెడ్యూల్ ప్రకారం సోమవారం మధ్యాహ్నం గం.3 వరకు కొనసాగింది. ఆ సమయంలోపు ఏలూరు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి వచ్చిన అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే స్వీకరించారు. చివరి రోజు అయిన సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులు, వారి మద్దతుదారులతో కలెక్టరేట్ పరిసరాలు కోలాహలంగా మారాయి.

72 నామినేషన్ పత్రాలు దాఖలు

ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఆఖరి రోజు 29 మంది అభ్యర్థులకు చెందిన 48 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

ఆఖరి రోజు అయిన 48 నామినేషన్లతో కలిపి ఇప్పటివరకు 49 మంది అభ్యర్థులకు చెందిన 72 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

నామినేషన్ల పరిశీలన ప్రక్రియ నేడు, ఉపసంహరణ ఈనెల 13న ఉంటుంది. పరిశీలన, ఉపసంహరణ పూర్తయిన తర్వాత బరిలో ఎంతమంది నిలుస్తారు అన్నది తేలుతుంది.

అనంతరం నిబంధనల మేరకు గుర్తుల కేటాయింపు, ఇతర ప్రక్రియలు కొనసాగుతాయి.

చురుగ్గా ఏర్పాట్లు
(1వ పేజీ తరువాయి)

నుండి పురుష, మహిళల టీములు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి. ఇందుకు సంబంధించి ఈ నెల 6వ తేదీ వరకూ ఎంట్రీలు స్వీకరించగా, 26 పురుషుల జట్లు, 7 మహిళల జట్లు ఎంట్రీలు పంపాయి. ఒక్కొక్క జట్టులో 18 మంది క్రీడాకారులు, ఒక కోచ్, ఒక మేనేజరులతో మొత్తం 20 మంది సభ్యులు ఈ పోటీలకు హాజరు కానున్నారు. కాకినాడ జిల్లా ప్రాధికార సంస్థ తొలిసారి ఆతిథ్యం ఇస్తున్న ఈ జాతీయ టోర్నమెంట్ నిర్వహణకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జాయింట్ కలెక్టర్ కన్వీనర్‌గా, డిఆర్ఓ, సిపిఓలు సభ్యులుగా ఆర్గనైజింగ్ కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీకి అనుబంధంగా టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించిన వివిధ ఏర్పాట్లను చేపట్టేందుకు, లాజిస్టిక్స్, ట్రాన్స్పోర్ట్, రిసెప్షన్, రిజిస్ట్రేషన్, ఫుడ్, బస, వైద్యం, పారిశుద్ధ్యం తదితర అంశాల పర్యవేక్షణకు జిల్లా అధికారుల కూర్పుతో 14 ఉప కమిటీలను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. ప్రారంభ, ముగింపు వేడుకలను ఉత్సవ, సాంస్కృతిక కమిటీలు నిర్వహిస్తాయి. టోర్నమెంట్‌లో జరిగే రోజువారీ పోటీలు, టీముల వివరాలు, విజేతల సమాచారాన్ని టెక్నికల్ కమిటీ, ప్రెస్ అండ్ మీడియా కమిటీలు మీడియాకు ఎప్పటికప్పుడు అందిస్తాయి. అలాగే టోర్నమెంట్ ఛీఫ్ కోఆర్డినేటర్‌గా జిల్లా స్పోర్ట్స్ డవలప్ మెంట్ ఆఫీసర్ బి. శ్రీనివాస కుమార్ వ్యవహరిస్తారు. టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్టేడియంలో ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సన్నాహక ఏర్పాట్లపై గత వారం రోజులుగా ఉప కమిటీలతో నిత్యం సమీక్షించి అవసరమైన సూచనలు ఆదేశాలు జారీ చేసారు. ప్రేక్షకుల గ్యాలరీలు, క్రీడాకారుల చేంజింగ్ రూమ్‌లు, లైటింగ్, సౌండ్, త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్లే ఫీల్డ్ ప్రిపరేషన్, టీములకు బస, రవాణా, ఆహారం తదితర ఏర్పాట్లతో 2024-25 ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణకు రంగం సిద్ధం అవుతోంది.

ఒరిజినల్ లింకు డాక్యుమెంట్స్ పోయినవి

చుండూరి గీతా కుమారి W/o. తోట వెంకటేశ్వరరావు, డోర్‌నెం.22-15-5, ఎడ్లబజార్, పాలకొల్లు టౌన్, పాలకొల్లు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, నాయొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ నెం. 1293/2014, 979/2000, 3314/1998, 3316/1998, 1791/1994 లను భీమవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఇ.సి., మరియు జిరాక్స్ తీసుకొను నిమిత్తం ది.04.02.2025 వ తేదీన ఉదయం 10 గం॥కు మా ఇంటి నుండి భీమవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్ళుచుండగా భీమవరం-1 పరిధిలో నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ పోయినవి. ఎంత వెదికినను దొరకలేదు. కావున ఎవరికైననూ, దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు

ఐదేళ్లలో ఏపీలో రూ. 3707.43 కోట్లు సిఎస్ఆర్ నిధులు ఖర్చు

విశాలాంధ్ర-ఏలూరు: ఏపీలో ప్రత్యేకించి ఏలూరు జిల్లాలో గత ఐదేళ్లలో రిజిస్టర్ చేసుకుని ప్రస్తుతం పని చేస్తున్న కంపెనీలు ఖర్చు చేసిన సిఎస్ఆర్ నిధుల వివరాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఏలూరు

జిల్లాతో సహా ఏపీలో మొత్తం 15,635 కంపెనీలు పనిచేస్తున్నాయని, 2018-19 నుండి 2022- 23 ఆర్థిక సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో రూ.3707.43 కోట్లు సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసినట్లు కేంద్రమంత్రి బదులిచ్చారు. మొత్తం 25 విభాగాలకు ఈ నిధులు కేటాయించగా, వాటిలో విద్యారంగానికి రూ.734.68 కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.1050.49 కోట్లు, జీవనోపాధి మెరుగుదలకు రూ.237.43 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.706.47 కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు.

అంగన్వాడీ చిన్నారులకు నులి పురుగు మాత్రల పంపిణీ

విశాలాంధ్ర-కామవరపుకోట: మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సోమవారం నులిపురుగు మందులు వేసినట్లు అంగన్వాడి సూపర్వైజర్ బి. మంగాదేవి తెలిపారు. కామవరపుకోట మండలంలో పలు అంగన్వాడి

సెంటర్లను మంగాదేవి సందర్శించారు. జోగడగూడెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌లో పిల్లలకు స్వయంగా నులిపురుగు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ కుమారి, అంగన్వాడీ టీచర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర -భీమవరం: ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్

విభాగం అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన పాల్గొని చేతుల పరిశుభ్రత, పౌష్టికాహారం, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బి.అరవిందస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ పి.రాజశేఖర్, సత్యనారాయణ, జిప్రసాద్ బాబు, రాయలం వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నామినేషన్‌కు తరలి వెళ్లిన నాయకులు

విశాలాంధ్ర-లింగపాలెం : ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖర్ నామినేషన్ కు లింగపాలెం మండలం నుంచి తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు ఏలూరు తరలి వెళ్లారు. టిడిపి మండల అధ్యక్షులు గరిమళ్ల చలపతి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

రాయంకుల చక్రధరరావు,జనసేన నాయకులు పి.మహేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకులు నామినేషన్‌కు తరలి వెళ్లారు.

క్షయవ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: క్షయ వ్యాధిపట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని టీబీ రాష్ట్ర శాఖ జాయింట్ డాక్టర్ డాక్టర్ టి రమేష్ అన్నారు. సోమవారం నూజివీడు నియోజక వర్గం, గొల్లపల్లి పిహెచ్సి పరిధిలోని గ్రామాల లోని క్షయ వ్యాధిగ్రస్తు లను ఆయన పరీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ విధమైన వ్యాధి లక్షణాలు కనబడినా వెంటనే దగ్గర్లోని ఆరోగ్య సిబ్బందిని కలిసి వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు. వ్యాధిగ్రస్తులు తీసుకోవలసిన చర్యలు, చికిత్స విధానం ఇమ్యునైజేషన్ జిల్లా శాఖ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు వివరించారు. నూజివీడు టీబి క్లినిక్ అధికారిణి డాక్టర్ ఎం దుర్గాభవాని, గొల్లపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ పి. శ్రీనివాస్ గౌతమ్, టీబీ సిబ్బంది సురేష్, జగన్, జ్యోతి, పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్ గుండ్రు శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర-చింతలపూడి : గ్రామ సభలు నిర్వహించి భూయజమాని ప్రమేయం లేకుండానే వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దంతా కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని ఈనెల 12వ తేదీ జరుగు మండల స్థాయిలో ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం చింతలపూడి సిపిఐ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సంబంధం లేకుండా కౌలు చేసే రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గుర్తింపు కార్డు పొందిన వారికి ఆర్.బి.ఐ రూల్స్ ప్రకారం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రెండు లక్షల వరకు హామీలేని రుణాలు ఇవ్వాలని, మండల స్థాయిలో జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం నాయకులు తాడిగడప మాణిక్యాలరావు, సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య ఉన్నారు.

మన్యం బంద్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కుక్కునూరు: ఈ నెల 11,12 తేదీల్లో చేపట్టిన 48 గంటల నిరవధిక మన్యం బంద్ ను విజయవంతం చేయాలని గిరిజన సంఘం కుక్కునూరు మండల నాయకులు వరసా పాపారావు కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లోకసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు విశాఖలో జరిగిన పర్యాటక అభివృద్ధి సదస్సులో ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధికి 1/70 యాక్ట్, అటవీ హక్కుల చట్టాలు అడ్డు అని వాఖ్యలు చేయడం దారుణమన్నారు. గిరిజనుల చట్టాలు,వారి ఆత్మగౌరవాన్ని హేళన చేస్తూ వాఖ్యలు చేసిన అయ్యన్న పాత్రుడు తక్షణమే గిరిజనులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బంద్లో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కుక్కునూరు గిరిజన సంఘం నాయకులు వరసా నాగేశ్వరరావు, పొట్ల లక్ష్మయ్య, కళ్లయ్య తదితరులు పాల్గొన్నారు.

24న చలో తాడేపల్లి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు),సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 24న తాడేపల్లి గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొలిమే బాల యేసు పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం భారత కమ్యూనిస్టు పార్టీ శాఖ కార్యదర్శి, బికెఎంయు మండల కమిటీ సభ్యురాలు కుంచే పాప అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బికెఎంయు జిల్లా ఉపాధ్యక్షుడు గోలిమే బాలయేసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తానని ప్రకటించిన హామీ మేరకు ఇళ్ళ స్థలాలు యిచ్చి ఇల్లు కట్టుకోవటానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన పిదప ఈ నెల లో జరిగిన మంత్రివర్గ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు,పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లుహామీపై కేబినెట్ లో తీర్మానం చేసి ఆమోదించి జీవో జారీ చేసిందని ,తక్షణం ఇల్లు కట్టుకునే

పేదవారికి వారికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు తక్షణం 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజువారి కూలీ రూ.600 లు ఇవ్వాలని కోరుతూ 24వ తేదీన విజయవాడలో కమిషనరేట్లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, మండలం లోని పేదలను, వ్యవసాయ కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పంగిడిగూడెం శాఖ కార్యదర్శి దాసరి నాగభూషణం, గుదే ఆశీర్వాదం, గోలిమే భాస్కరరావు, నెట్ రామారావు, మాను కొండ చల్లారావు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగులను నివారించాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -భీమవరం: నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకుని రక్తహీనతకు దూరం కావాలని, రోగ నిరోధక శక్తి మెరుగు పరుచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక బాలికోన్నత పాఠశాలలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కార్యక్రమం ప్రారంభించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులతో బెంచి పై కలిసి కూర్చుని ఆప్యాయంగా పలకరించారు. విద్యార్థులు అందరితో ఒకేసారి నులి పురుగుల నివారణ మాత్రలను వేసుకునేలా ఉత్తేజపరిచి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు బయట అమ్మే పానీ పూరీలు, నూడిల్స్, వివిధ రకాల తినుబండారాలను అస్సలు తిన కూడదని సూచించారు. వీలైనంత ఎక్కువగా ఇంటి వద్ద అమ్మ చేసిన వంటకాలను తినాలని అన్నారు. నులిపురుగులు ప్రమాదకరమైనవని అన్నారు. వీటివల్ల రక్తహీనతతో పాటు అనేక రకముల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు.

ఐరన్ శాతం ఎక్కువ ఉండే ఆకుకూరలు, వేరుశెనగ ఉండలు, నువ్వుల ఉండలు వంటి ఆహారంగా తీసుకుంటే అన్ని విధాల పని చేయగలిగే శక్తి సామర్థ్యాలు కలుగుతాయని అన్నారు. కార్యక్ర మంలో ఆర్.బి.ఎస్.కే పి.ఓ డాక్టరు సిహెచ్. భావన, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి.భాను నాయక్, డిఈఓ ఇ.నారాయణ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి సుజాత రాణి, మధ్యాహ్న భోజన పథకం కోఆర్డినేటర్లు కె.కృష్ణారావు, హెచ్.ఎం వివిఎం రాధాకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం నియోజకవర్గ నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందజేశారు. పెంటపాడు మండలం కేవన్ రోడ్డు నుండి బోడపాడు వరకు రోడ్డు నిర్మాణం కొరకు కోటి 60 లక్షలు నిధుల మంజూరు చేయ వలసిందిగా ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించారు చంద్రబాబు. ముఖ్య మంత్రి ఉన్నతాధి కారులను తన బోర్డు నిధులు విడుదల చేయవల సిందిగా ఆదేశం చారు. కోకో రైతులు ఎదు ర్కొంటున్న సమస్య లను, ఇంటర్నేష నల్ మార్కెట్కు తగ్గట్టుగా రేటు కల్పించవలసిందిగా ముఖ్యమంత్రిని కోరారు. అందుకు ముఖ్య మంత్రి సాను కూలంగా స్పందించి ఉన్నత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాల్సిం దిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొమ్ముగూడెంకు చెందిన కోకో రైతులు పట్టిఘాటి వెంకట రామారావు, గారపాటి శ్రీనివాస్, ఉప్పలపాటి వీరాజు పాల్గొన్నారు.

చెరువుల అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర - లింగపాలెం: జీవనాడులైన చెరువుల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగా చెరువులలో ఆక్రమణలు తొలగించే పను లను వేగవంతంగా చేస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ ఈఈ దేవ ప్రకాష్ తెలిపారు. జీవనాడులైన చెరువుల అభివృద్ధి ఎప్పటికీ? అంటూ విశాలాంధ్రలో ప్రచు రించిన కథనంపై ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందిం చారు. చెరువుల అభివృద్ధికి తీసుకుంటున్న వివరాలను ఈఈ తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని చెరువులు నిర్లక్ష్యానికి గురవుతూ వస్తున్నాయనేది వాస్తవమేనని ఇప్పుడు వీటిని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెరువులకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ వెట్రిసెల్వికి నివేదిక అందజేశామని కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా అనేక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. చెరువులలో మట్టి తవ్వకాలు పూర్తిగా నిషేధించామని అక్రమంగా మట్టి తవ్వకాలు జరిగితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మట్టిని తవ్వే మిషన్లను, మట్టిని తరలించే ట్రాక్టర్లను, ఇతర వాహనాలను సీజ్ చేయడమే కాక తవ్వకాలు జరిపే వారిపై, తరలించే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ముందుగా ఆక్రమణదారులకు నోటీసులు అందజేస్తున్నామని ఈ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. చెరువు గర్భాలను ఆక్రమించుకున్న ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణలు వదిలి వెళ్లాలని ఈఈ తెలిపారు. అధికారుల ఆదేశాలను అనుసరించకపోతే ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.

ఎక్సైజ్ దాడుల్లో 400 లీటర్ల బెల్లపుఊట ధ్వంసం

విశాలాంధ్ర-ముసునూరు : ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సిహెచ్ అజయ్ కుమార్ సింగ్ తెలిపారు. నాటుసారా రహిత ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నవోదయం 2.0 కార్యక్ర మంలో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ కె.వి.ఎన్ నాగ ప్రభుకుమార్ ఆదేశాల మేరకు సోమవారం చెక్కపల్లిలో జరిపిన దాడులలో తాళం రాజు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, అతనిని అదుపులోకి తీసుకొని నూజివీడు కోర్టుకు తరలించినట్లు సూపరింటెండెంట్ సిహెచ్ అజయ్ కుమార్ సింగ్ అన్నారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పిఎస్ డి.భోగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహించిన,నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కలిగి ఉన్న నేరమని, సారా తయారీకి బెల్లం సప్లై చేసే వారి పైన, బెల్లపుఊట బట్టీలు కలిగి ఉన్న భూయజమానుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 9440902462కు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, తెలియజేశారు.

పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - పాలకోడేరు : ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని, భోజనం చేసే ముందు, భోజనం చేసిన తర్వాత, కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత, బయటకు వెళ్ళినప్పుడు, వచ్చినప్పుడు చేతులను, కాళ్ళను శుభ్రంగా కడుక్కోవడం వల్ల మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని జిల్లా వ్యాధి నిరోధక శాఖ అధికారి దేవ సుధ అన్నారు . మండల కేంద్రమైన పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి. రెడ్డియ్య విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హ్యాండ్ వాష్ గురించి తెలుసుకోవాలన్నారు. డాక్టర్ రంగం నాయుడు మాట్లాడుతూ వారానికి ఒకసారి గోళ్ళను కత్తిరించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పొందవచ్చుని సంవత్సరానికి రెండుసార్లు ఈ నులి పురుగుల నివారణ మాత్రలు వేసుకోవడం ద్వారా రక్తహీనత నుంచి తప్పించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మరొక వైద్యురాలు డాక్టర్ స్వర్ణ నిరంజని, సిహెచ్ఓ సత్యనారాయణ, పీహెచ్ఎన్ కుమారి, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మన్యం బంద్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వేలేరుపాడు : వివిధ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన మన్యం బంద్ జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శులు కారం దారయ్య, ధర్ముల రమేష్ సోమవారం ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. ఈనెల 11, 12 తేదీలలో 48 గంటల పాటు నిరవధిక రాష్ట్ర మన్యం బంద్ ను చేపడుతున్నట్లు తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలని చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం అడ్డుగా ఉన్నాయని వ్యాఖ్యానించడం దారుణమన్నారు. ఆ చట్టాలను సవరణ చేయడం ద్వారా పెట్టుబడులు ఆకర్షించి పర్యాటక రంగం అభివృద్ధి చేయొచ్చని చట్టాలను సవరణ చేయాలని అనడం అయన అవివేకానికి నిదర్శనమన్నారు. మండలంలోని వ్యాపార, వర్తక, వాణిజ్య సంఘాలు, పాఠశాలలు, కాలేజీలు, హోటల్స్ స్వచ్ఛందంగా బంద్ చేసి సహకరించాలని కోరారు.

విద్యార్థులకు డి వార్మింగ్ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర - కలిదిండి: నులిపురుగుల నివారణకు విద్యార్థులకు డి వార్మింగ్ మాత్రలను వేయుచున్నట్లు డాక్టర్ ధీరజ్ కుమార్, ఎస్కె. అబ్బార్ ఉస్మాన్ తెలిపారు. సోమవారం మండలంలోని కోరుకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జాతీయ నులిపురుగుల నివారణలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదువుతున్న 3237 మంది విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగు మాత్రలు వేసినట్లు తెలిపారు. రక్తహీనత, పోషకాహారం లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం వంటి వాటిని తగ్గించడానికి డి వార్మింగ్ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.వి రమణ, పి. సాల్మన్, ఏఎన్ఎంలు, సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాకర్లమూడి సర్పంచ్ నాగ పండు అనారోగ్యంతో మృతి

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కాకర్లమూడి గ్రామ సర్పంచ్ కాళ్ల నాగ పండు (48) ఆదివారం రాత్రి ఇంటి వద్దనే మృతి చెందారు. గత కొద్ది రోజుల నుండి ఆయన అనారోగ్యంతో బాధపడు తున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నాగ పండు గ్రామ సర్పంచ్‌గా అనేక సేవలు అందించారని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు,మండల టిడిపి అధ్యక్షులు పాతూరి విజయకుమార్, మాజీ సర్పంచ్ కడియాల రవిశంకర్ పేర్కొంటూ సంతాపం వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు నాగపండు దేహాన్ని సందర్శించి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.

ప్రకృతి వ్యవసాయ రసాయనం తయారీ

విశాలాంధ్ర-మండవల్లి: అలినగరం గ్రామంలో గౌతమ్ నేచురల్స్ ప్రకృతి వ్యవసాయ వండర్ల, ఉత్పత్తుల కేంద్రంలో బ్రహ్మాస్త్రం 50 లీటర్లు తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గౌతమ్ కుమార్ మాట్లాడుతూ పచ్చ పురుగు, పొగాకుల అద్దె పురుగు నివారణకు ఎకరా పంట పొలాలపై మూడు లీటర్ల బ్రహ్మాస్త్రం 100 లీటర్ల నీటిలో కలిపి స్ప్రేయింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ నాగ విజయ,ఐసీఆర్పి నాగవాణి తదితరులు పాల్గొన్నారు.

వేసవి వస్తోంది...ముందస్తు చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-వేలేరుపాడు : రానున్నది వేసవి... తలచుకుంటేనే గత కాలంలో జరిగిన అగ్ని ప్రమాదాలు స్థానికులకు భయాందోళనలు కలిగిస్తోంది. రెక్కల కష్టం మీద ఎన్నో సంవత్సరాలుగా సంపాదించుకున్న వివిధ వస్తువులు, సామగ్రి కళ్ళ ముందే కాలి బూడిద అవుతుంటే కన్నీరు మున్నీరుగా విలపించటం తప్ప ఏమీ చేయలేని దుస్థితి వారిది. అయ్యో పాపం అంటూ ప్రభుత్వం, దాతలు చేసే సహాయం కొద్ది రోజులు మాత్రం పూట గడవడానికే గాని ఆ పై బాధితుల ఇబ్బందులు వర్ణనాతీతం. గడిచిన ఏడాదిలో బుర్రతోగు, కట్కూర్, పుచిరాల, కొత్తూరు, కన్నాయిగుట్ట తదితర గ్రామాల్లో సంభవించిన ప్రమాదాలతో సర్వం కోల్పోయి బాధితులు రోడ్డున పడ్డారు. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలు తాము సంపాదించుకున్న దానిలోనే కొద్దికొద్దిగా దాచి ఇంట్లో అవసరమైన వస్తువులు కొనుగోలు చేయడానికి సంవత్సరాల కాలం పడుతోంది. అలా కూడా కట్టుకున్న ఇల్లు, వస్తువులు కళ్ళముందే అగ్నికి ఆహుతవుతుంటే వారి ఆవేదన చూపరులను సైతం కంటతడి పెట్టించింది. శాశ్వత పరిష్కారం కోసం పదే పదే వేడుకుంటున్నా పట్టించుకునే వారే కరవయ్యారు.

కట్టుకునే స్తోమత లేదు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురవుతాయని ప్రభుత్వం అందించే కాలనీల మంజూరు ఆపేశారు. మండలంలోని తాట్కూర్ గొమ్ము, రేపాకగొమ్ము, కోయిదా, కట్కూరు, నార్లవరం, తిరుమలాపురం, రుద్రంకోట పంచాయతీలలోని సుమారు 50 గ్రామాల్లో పది

(ఫైల్ ఫోటో)

సంవత్సరాలుగా కాలనీల మంజూరు ఆగిపోయింది. దీంతో ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ సహాయం అందక సొంతంగా నిర్మించుకునే అంత ఆర్థిక స్తోమత లేక ఎప్పుడు కూలిపోతాయో తెలియని ఇళ్లల్లో పేద కుటుంబాల వారు కాలం వెళ్లదీస్తున్నారు. త్వరగా పునరావాస ప్రాంతాలకు తరలించండి లేదా కాలనీలు మంజూరు చేయండి అని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ముందస్తు చర్యలు చేపట్టాలి

వేసవి కాలంలో మండలంలో జరిగిన గత అనుభవాల దృష్ట్యా వేసవిలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలంటున్నారు. ప్రతి ఏడాది మండలంలో ఏదో ఒక గ్రామంలో అగ్ని ప్రమాదంలో చిక్కుకుంటుందని దీంతో బాధితులు కోలుకోలేని పరిస్థితి నెలకొని ఒక్క ప్రమాదంతో కుటుంబమే చిన్నాభిన్నం అవుతుందని స్థానికులు వాపోతున్నారు. మారుమూల అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉన్న గ్రామాలు అగ్ని ప్రమాదానికి గురైతే కుక్కునూరు మండలం నుండి అగ్నిమాపక యంత్రం వచ్చే సరికి సర్వనాశనం అవుతుంది. అందరికీ అందుబాటులో ఉండేలా మండలంలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచితే ప్రమాదాల వలన కలిగే నష్టాన్ని కొంతవరకైనా నిలువరించే అవకాశం ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

వేసవి గడిచేవరకు భయమే

కారం దారయ్య, కన్నాయిగుట్ట

వేసవి కాలం గడిచేవరకు ప్రతి ఏడాది భయపడాల్సి వస్తోంది. అగ్ని ప్రమాదం సంభ వించిం దంటే గ్రామంలోని అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. గత ఏడాది తమ గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదం వలన గిరిజన పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. అగ్నిమాపక యంత్రాలు వేసవి గడిచేవరకు అందుబాటులో ఉంచాలి.

నేటికీ కోలుకోని కుటుంబాలు

యర్రా మధు, వేలేరుపాడు

మండలంలో కలిగిన అగ్ని ప్రమాదాలతో సర్వం కోల్పోయిన కుటుంబాలు నేటికి కోలుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. వృద్ధుల పరిస్థితి మరీ అధ్వానం. తిరిగి కనీసం పూరిల్లు కూడా నిర్మించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో ఉన్న పేద కుటుంబాలకు వేసవిలో సంభవించే అగ్ని ప్రమాదాల నుండి కొంతవరకైనా భరోసా ఉండాలంటే ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి.

తప్పుడు కేసుపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పాలకోడేరు : తనపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయాలని చూడటంపై చర్యలు తీసుకోవాలని ఆర్.టి.ఐ ప్రొటెక్షన్ కౌన్సిల్, సీనియర్ జర్నలిస్టు అండ్ స్టేట్ సెక్రెటరీ కె. రవికుమార్ సోమవారం పాలకోడేరు సబ్ ఇన్స్పెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆర్ టి ఐ ప్రొటెక్షన్ కౌన్సిల్ స్టేట్ సెక్రెటరీగా, రెండు దశాబ్దాలకు పైగా సీనియర్ జర్నలిస్ట్ గా పని చేస్తున్నానని ప్రభుత్వానికి ఏదైనా నష్టం జరిగిన సందర్భంలో గానీ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో గాని వారి తరుపున ఆర్ టి ఐ యాక్ట్ ప్రకారం ప్రశ్నిస్తానని దానిని అనుసరించి మీడియా వేదికగా రాజ్యాంగానికి అమలులో ఉన్న భారత చట్టాలను అనుసరిస్తూ వార్తలు రాస్తూ ఉంటానని తెలిపారు. అదే కోవలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించి కలెక్టరేట్ ను మంజూరు చేసిందని అద్దె భవనాల్లో కలెక్టరేట్ ను నిర్వహిస్తున్నారని భీమవరం మున్సిపల్ లిమిట్స్ ఐదో వార్డ్ కుముదవల్లి రోడ్డులో గల ఏఎంసి లో ఉన్న 20 ఎకరాల భూమిని కలెక్టరేట్ కు కేటాయిస్తూ సదరు భూమిని రెవిన్యూ శాఖకు బదిలీ చేసి 80 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ క్యాంపస్ ను నిర్మించేందుకు 2024 మొదటిలో రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచిందని తెలిపారు. ఇంతవరకు బాగానే జరిగినా ఉండి ఎమ్మెల్యేగా గెలిచిన కనుమూరి రఘురామకృష్ణంరాజు భీమవరం కలెక్టరేట్ ను ఉండి నియోజకవర్గంలోనికి తీసుకు వెళ్లే విధంగా

చర్యలు తీసుకున్నట్లు, తెలిసి ముందుగానే భీమవరం పట్టణ వాసిగా సోషల్ మీడియా వేదికగా ఈ వార్తను ప్రజల్లోకి తీసుకు వెళ్లినట్లు తద్వారా ఈ విషయమై ప్రజలు ఉద్యమబాట పట్టినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ తరలిపోతుందన్న సమాచారంతో అన్ని పార్టీలతో అఖిలపక్ష కమిటీ కూడా ఏర్పాటైందని అన్నారు. ఉండి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో పంట కాలువ గట్లపై చాలాకాలంగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కాలువ నీరు కలుషితం అవుతుందన్న కారణంగా బలవంతంగా ఆ ఇళ్లు ఖాళీ చేయించిన ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు పై వార్తలు రాసినట్లు తెలిపారు. ఇవన్నీ మనసులో పెట్టుకుని తనపై తప్పుడు కేసు బనాయించి తనను అన్యాయంగా అరెస్ట్ చేయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అందువల్ల ఈ అంశంపై పోలీసు వారికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. తనపై అక్రమ ఫిర్యాదు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుతో తనకు ప్రాణహాని ఉన్నందున తనకు రక్షణ కల్పించాలని, తన ఫిర్యాదు పై తక్షణమే ఎఫ్ ఐ ఆర్ రిజిస్టర్ చేసి విచారణ చట్ట ప్రకారం దోషులను శిక్షించాలని పోలీసులను కోరారు.

5360 మంది విద్యార్థులకు నులిపురుగు మందు పంపిణీ

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమం సందర్భంగా ఆల్బెండజోల్ 400 ఎం జి మాత్రలు పంపిణీ చేసినట్టు పిప్పర పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ కె.ప్రియాంక సోమ వారం తెలిపారు. పీహెచ్‌సి పరిధిలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో 5860 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వవలసి ఉండగా 5360 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. మొత్తం 92 శాతం పూర్తి అయినట్లు ఆమె తెలిపారు. మిగిలిన వారికి మంగళవారం వేస్తామని ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం పీజీ వెంకటేశ్వర్లు ఎం పి హెచ్ ఓ జి వెంకటేశ్వర్లు, పిహెచ్ఎన్ అన్నా కుమారి, టీవీ సుబ్బలక్ష్మి, ఏఎన్ఎం వాణిశ్రీ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో : జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమం సందర్భంగా గణపవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో మాత్రలు పంపిణీ చేశారు. 5926 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వవలసి ఉండగా 5755 మందికి ఆల్బెండజోల్ మాత్రలు ఇచ్చినట్లు వైద్యాధికారి డాక్టర్ పిహెచ్ ఆర్ఎస్ సంతోష్ వి కిరణ్మయి తెలిపారు.

పేరాబత్తులకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - రావులపాలెం : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీయే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి ఏలూరు వెళ్తున్న పేరాబత్తుల రాజశేఖర్‌కు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివి గణేష్ కుమార్, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, వాసిరెడ్డి రాంబాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ సంఖ్యలో వాహనాలతో ర్యాలీగా కొత్తపేట నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కెవి సత్యనారాయణ రెడ్డి,కరుటూరి నరసింహారావు, పాలూరి సత్యానందం, గుత్తుల రాంబాబు, చిలుపూరి సతీష్ రాజు, కేత శ్రీను, కంఠంశెట్టి శ్రీనివాస్, బండారు బాబీ, తోట స్వామి, అంబటి కిషోర్, అయినవిల్లి సత్తిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతివర్ధన సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - పెద్దాపురం : మండలంలోని పులిమేరు శాంతివర్ధన సేవలు అభినందనీయమని దేవి షీ ఫుడ్స్ అధికార బృందం తమ సంతోషాన్ని వ్యక్తం చేసింది. షీ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ బ్రహ్మానందం జన్మదినం సందర్భంగా సోమవారం విద్యార్థులకు అవసరమైన ఫిజియోథెరపీ కిట్లు, దుప్పట్లు, చాపలు, స్కూల్ ఏకరూప దస్తులను పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు, ప్రిన్సిపాల్ సత్య దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా షీ ఫుడ్స్ సిబ్బంది పాఠశాల విద్యార్థులకు అందుతున్న సేవలను చూసి సంతృప్తి వ్యక్తం చేసి వీరబాబు, సత్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఏఓ వేణు, ఫిజియోథెరపిస్ట్ బార్గవి, బాబి, అప్పలరాజు, శివ, దుర్గాప్రసాద్, విశాల, రాజేంద్ర, పాల్గొన్నారు.

భవితలో : స్థానిక భవిత కేంద్రంతో షీఫుడ్ అధినేత బ్రహ్మానందం జన్మదినం సందర్భంగా సుమారు రూ.25 వేలు విలువైన టీఎల్ఎం భోదనా సామాగ్రిని భవిత కేంద్రంఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ రెడ్డికి అందజేశారు. ఎంఈఓ చౌదరి మాట్లాడుతూ దేవి షీ ఫుడ్స్ యాజ మాన్యం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివజ్యోతి, షీఫుడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

భూ సర్వే పారదర్శకంగా ఉండాలి : జేసీ

విశాలాంధ్ర - గోపాలపురం : భూ సర్వేలను రైతుల సమక్షంలో పారదర్శకంగా సర్వేలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాయుడు పేర్కొన్నారు సోమవారం మండలంలోని గుడ్డిగూడెం గ్రామాన్ని పైలెట్ గ్రామంగా రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా చేయాలని, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులకు పారదర్శకంగా సర్వేలు చేయాలని సూచించారు. రైతులకు ముందుగా సమాచారం అందించాలని, రైతుల సమక్షంలో సర్వే చేసేటప్పుడు ఎటువంటి అవకతవకలు పాల్పడకుండా జాగ్రత్తగా భూ సర్వేలు చేయాలన్నారు. అనంతరం గోపాలపురంలో వ్యవసాయమార్కెటింగ్ ఆవరణలో ఉన్న పౌర సరఫరాల బియ్యం గోడౌన్‌ను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పౌరులకు అందించే బియ్యం, పంచదార కందిపప్పు, సకాలంలో అందించేందుకు సిబ్బంది కృషి

చేయాలన్నారు. బడి పిల్లలకు అందించే బియ్యం, సకాలంలో సక్రమంగా అందించాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కె.అజయ్ బాబు, డిప్యూటీ తహసిల్దార్ తాతపూడి దివాకర్ బాబు, సివిల్ సప్లై గోడౌన్ ఇంచార్జ్, వీఆర్వోలు, వీఆర్ఏలు, రైతులుతదితరులు పాల్గొన్నారు.

96 శాతం అల్బెండజోల్ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర - కడియం : 19 వ రౌండ్ జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం ఫిబ్రవరి 10న సోమవారం విజయవంతం గా జరిగిందని కడియం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిణి డాక్టర్ ఎం మణిజ్యోత్స తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1-19 సంవత్సరాల వయస్సు గలవారికి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఈ మాత్రలు వేయడం జరిగిందని తెలిపారు. 7128 మందికి ఈ మాత్రలు ఇవ్వాలనే లక్ష్యం పెట్టుకున్నామని, 6852 మందికి మాత్రలు పంపిణీ చేశామన్నారు. దీనితో 96% శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని, మిగిలిన వారికి కూడా

మాత్రలు ఇచ్చి నూరు శాతం లక్ష్యం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ నాగసాయి మౌర్య, ఆరోగ్య విస్తరణాధికారి ఎం రామకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - గోపాలపురం : గుణాత్మకమైన విద్యతోపాటు పూర్తి వసతులు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలల విద్యను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు బోడ వెంకటలక్ష్మి కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక ప్రత్యేక పాఠశాల ఉప్పరగూడెం ఆఫ్ గోపాలపురంలో ప్రధానోపాధ్యాయులు బోడ వెంకటలక్ష్మి అధ్యక్షతన, సిఆర్పి కొయ్య నాగరాజు ఆధ్వర్యంలో 'ఎన్రోల్మెంట్ డ్రైవ్' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అయినపర్తి వెంకటలక్ష్మి సెంటర్ నుండి పదిమంది విద్యార్థులను "ప్రీ ప్రైమరీ" సర్టిఫికెట్ తో పాఠశాలలో చేర్పించినట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తులు, బాగ్స్, బెల్టు, షూ, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఇంగ్లీష్ మీడియం విద్య, 'అమ్మకు వందనం' మొదలగు ఎన్నో

సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలు పేదలకు ఒక వరమని, ప్రభుత్వ పాఠశాలలు నేటి కాలంలో కార్పొరేట్ స్కూల్స్‌కి ధీటుగా ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు బోడ వెంకటలక్ష్మి తెలియజేశారు. తల్లిదండ్రులు మీ పిల్లలను అందుబాటులో ఉన్న "ప్రభుత్వ పాఠశాల"లో చేర్పించి విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అత్తంటి శ్రీదేవి, సదా దుర్గ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

స్టెమి ఇంజెక్షన్ సంజీవని

విశాలాంధ్ర - ఏలేశ్వరం : గుండెపోటుకు స్టెమి ఇంజెక్షన్ సంజీవని అని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ శైలజ అన్నారు. స్టెమి ఇంజెక్షన్‌తో గుండెపోటుతో ఉన్న వ్యక్తికి ఒక గంటలో ప్రాణాన్ని సంరక్షించే అవకాశం ఉందని, ఈ విషయంపై విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లే విధంగా ప్రచారం చేయాలని ఆమె అన్నారు. సోమవారం ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో "స్టెమీతో గుండెకు భరోసా" కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. డాక్టర్ శైలజ మాట్లాడుతూ మొదటి గంటలోపు చాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండెదడ, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలతో పేషెంట్లు ఆసుపత్రికి రాగానే ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, మొదటి గంటలోపే రూ.45 వేలు విలువచేసే టినెక్టి ప్లస్ ఇంజక్షన్ ఉచితంగా ఇవ్వడం ద్వారా ప్రాణాన్ని కాపాడవచ్చునని అన్నారు. అటువంటి సమస్యలు ఉన్నవారు ఆసుపత్రికి రాగానే ఇసిజి తీసి కాకినాడలో ఉన్న జిజిహెచ్ హబ్ వెంటనే రిపోర్టులు మెయిల్ ద్వారా పంపించి, వారి సూచనలు తీసుకుని వెనువెంటనే టినెక్టి ప్లస్ ఇంజక్షన్ పేషెంట్‌కు అందించడం ద్వారా గంటలోనే ప్రాణాలు రక్షించడం జరుగుతుందన్నారు. అనంతరం స్టెమి ఇంజక్షన్ గుండెకు భరోసా అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు ఎన్ రఘుపతి, డాక్టర్ కె లావణ్య, డాక్టర్ సిహెచ్ డి స్రవంతి, డాక్టర్ వి రమేష్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - కడియం : 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా, కడియం మండలం కడియం గ్రామంలో గల శ్రీ భ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 23 నుంచి 27 వరకు మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు అప్పలి శ్రీమన్నారాయణ తెలిపారు. ఈ ఉత్సవాలు 23 ఉదయం స్వామివారిని పెళ్లి కుమారుడిని చేయడంతో మొదలవుతాయని 27న పుష్పయాగ ఉత్సవంతో ముగుస్తాయని తెలిపారు. ఈసందర్భంగా సోమవారం ఉదయం భక్తుల సమక్షంలో రాట ముహూర్తం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆయన తెలిపారు. భక్తులందరూ స్వామివారిని దర్శించి ఆయన కృపకు పాత్రులు కావాలని కోరారు.

నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - రాజానగరం : జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన రాజానగరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం (పిహెచ్ సి) ఆధ్వర్యంలో నులిపు రుగు నివారణకు సంబంధించిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వైద్యాధికారి డాక్టర్ జి రామ్ భాస్కర్ మాట్లాడుతూ తమ పి.హెచ్.సి పరిధిలో 22 గ్రామాల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ సరఫరా చేశామ న్నారు. మొత్తం 17,086 మందికి 16,500 మందికి మందులు పంపిణీ చేశారు. పి.హెచ్.సి సూపర్వైజర్ ఎస్.వి.వి. రమణ, సిబ్బంది సుధ, సోనియా ఆశా,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

డీవీ రాఘవులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

విశాలాంధ్ర-దేవరపల్లి: ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ యుటిఎఫ్ అభ్యర్థి డివి రాఘవులును మొదటి ప్రాధాన్యత ఓటులో గెలిపించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి జయకర్ పట్టభద్రులకు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం దేవరపల్లిలో ఎంపీపీ మెయిన్ పాఠశాలలో యుటిఎఫ్ నేతలతో సమావేశం నిర్వహించారు. అభ్యర్థి డివి రాఘవులును గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జయకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోవటం లేదు అన్నారు.

ముఖ్యంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయటంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. సమస్యలను పరిష్కరిం చడానికి యుటిఎఫ్ అభ్యర్థి రాఘవులును గెలిపించాలని కోరారు .యుటిఎఫ్ గౌరవ అధ్యక్షుడు శివరాజు, మండల అధ్యక్షుడు రామారావు, యుటిఎఫ్ నేతలు నరసమ్మ, ఉమాకాంత్, శ్రీ కన్య, రమాజానికి విజయబాబు పాల్గొన్నారు.

పేరాబత్తులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

విశాలాంధ్ర-దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గం, దేవరపల్లి మండలం,లక్ష్మీపురం గ్రామంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు టిడిపి దేవరపల్లి మండల అధ్యక్షులు ఉన్నద్రు అనిల్, నున్న చిన్ని, సుంకర దుర్గారావు , జేడి నాయకులతో కలిసి గవర్నమెంట్, ప్రైవేట్ ఎంప్లాయిస్, డిగ్రీ అర్హత ఉన్న అభ్యర్థుల వద్దకు వెళ్లి ఎమ్మెల్సీ ఎలక్షన్ క్యాంపెయింగ్ నిర్వహించి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కి ఒకటవ ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారి టీతో గెలిపించాలని, కూటమి ప్రభుత్వానికి

సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు యాగంటి వెంకట రత్నం ఇమ్మని సూరిబాబు , ఉప్పులూరి రామారావు ,నున్న నాగు,పోలుమాటి నాని, పోలుమాటి లక్ష్మణ్, కోమారపు చంద్రశేఖర్, దెయ్యాల శేఖర్ బాబు, ఉండవల్లి రమేష్, కూచిపూడి అబ్బులు, దెయ్యాల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

సత్య షాపింగ్‌మాల్ ప్రారంభం

విశాలాంధ్ర-దేవరపల్లి : తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో సోమవారం సత్య షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం జరిగింది ఆర్టీసీ బస్ స్టేషన్ ఎదురుగా తీగల రాజాకు చెందిన కాంప్లెక్స్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్ చార్టర్ అధ్యక్షులు తీగల రాజా ప్రారంభించారు. ఈ సత్య మాల్ జనరల్ మేనేజర్ సెంథిల్ మాట్లాడుతూ సత్య తమిళనాడులో 270 బ్రాంచ్‌లు, ఆంధ్రప్రదేశ్ దేవరపల్లిలో 46వ బ్రాంచ్‌ను సోమవారం ప్రారంభిం చామన్నారు. టీవీలు, ఏసీలు సెల్ ఫోన్లు గృహ పకరణ 0 వడ్డీతో ఫైనాన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ సెంథిల్ భవనం యజమాని తీగల రాజా అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరీపట్నం నిర్మలగిరి పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ జాను పీటర్, దుగ్గిన సూర్యచంద్రం, సత్య మాల్స్ డీజీఎం సురేష్, ఏజీఎం గోపి బ్రాంచ్ మేనేజర్ గణేష్ ,సత్య మార్కెటింగ్ దేవరపల్లి శబరిస్థానిక ప్రముఖులు వినియోగదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం పల్లంట్లలో సోమవారం ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కుమద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర తెలుగుదేశం మహిళ అధికార ప్రతినిధి కొయ్యలమూడి సుధారాణి, పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు కొయ్యలమూడి చిన్నబాబు, గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల దాసు, తెలుగుదేశం నాయకులు తాళ్లూరి శ్రీనివాస్, ఆలపాటి రాజేష్, నూతలపాటి గాంధీ, బొల్లం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చింతలూరులో బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - ఆలమూరు : నిత్య వైకుంఠ ద్వార క్షేత్రంగా విరాజిల్లుతున్న చింతలూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 17 నుంచి 22 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయని బ్రహ్మోత్సవ నిర్వాహక భక్త బృంద సభ్యులు తెలిపారు. ద్వితీయ పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వివరాలను భక్త బృంద సభ్యులు సోమవారం ఆలయ ప్రాంగణంలో మీడియాకు తెలియజేశారు. ఏడాది జరిగిన బ్రహ్మోత్సవాల్లో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారని, ఈ సంవత్సరం ప్రతి ఒక్కరు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

6 నెలలకు ఒక్కసారి అల్బెండజోల్ మాత్రల పంపిణీ : కలెక్టర్

విశాలాంధ్ర - తాళ్లపూడి : పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి 6 నెలలకు ఒకసారి నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం కె ఎస్ ఆర్ జిల్లాపరిషత్ హై స్కూల్‌లో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో 4,30,339 పిల్లలకు లక్ష్యానికి గాను 4,07,961 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేసి 94.8% మేర లక్ష్యసాధన పూర్తి చేసామన్నారు. మిగిలిన వారికి ఈ నెల 17న వేయడం జరుగుతుందన్నారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రతి 6 నెలలకు ఒకసారి నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయడం వలన రక్త హీనత, పోషకాహారలోపం నివారించవచ్చునని తెలియజేసారు. అంగన్వాడి కేంద్రాలు, స్కూల్స్, కాలేజి లలో ఉన్న 1-19 సంవత్సరముల పిల్లలందరికీ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధి కారి డా . కె వెంకటేశ్వరరావు, కొవ్వూరు ఆర్ డి ఓ రాణి సుస్మిత, డి సి హెచ్ ఎస్ డా . పద్మశ్రీ రాణి, డిప్యూటీ డిఎంహెచ్వో ఇంచార్జ్ డా .ధర్మ రాజు, ఆర్ పి ఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ డా. హరిచంద్ర ప్రసాద్ డిస్ట్రిక్ట్ సర్వేలన్స్ ఆఫీసర్ డా . రాజీవ్, జిల్లా ఎపిడిమియాలజిస్ట్ సుధీర్ బాబు జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. విజయ కుమారి, జిల్లా విద్యా శాఖాధికారి వాసుదేవరావు, తాళ్లపూడి పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా.హారిక గుప్తా ఎంపీడీవో రమణ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలామణి , తాళ్ళపూడి తహసీల్దార్ భారత , పంచాయతీ కార్యదర్శి ,ఆరోగ్య సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థికి మద్దతుగా తరలిన నేతలు

విశాలాంధ్ర - జగ్గంపేట : ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ సోమవారం ఏలూరులో నామినేషన్ వేశారు. ఈ నేపథ్యంలో అయనకు సంఘీభావం కలిపేందుకు పట్టభద్రులతో కలిసి కూటమి నేతలు జగ్గంపేట నుంచి బయలుదేరి వెళ్లారు. వారికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటును రాజశేఖర్‌కు వేయాలని పట్టభద్రులను కోరారు.

రక్తదాతలను ప్రోత్సహిద్దాం : కోసూరి

విశాలాంధ్ర - కాకినాడ : రక్తదాతలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ(కేసిబిఎస్) అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. కేసిబిఎస్ మాజీ అధ్యక్షులు దివంగత కోసూరి యదుసూర్య జయంతి సందర్భంగా స్థానిక సూర్యారావుపేటలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తొలుత కేసీబీఎస్ వ్యవస్థాపకులు కోసూరి కృష్ణారావు, కోసూరి ఎదుసూర్య విగ్రహాలకు పాలకవర్గ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రోటరీ క్లబ్ సహకారంతో ఏర్పాటైన ఈ రక్తదాన శిబిరంలో సంస్థ ఉద్యోగులు, సభ్యులు, ఖాతాదారులు పెద్ద ఎత్తున హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఒకరు చేసే రక్తదానం

ప్రాణాపాయంలో ఉన్న మరొకరికి ప్రాణదానం వంటిదన్నారు. కేసిబిఎస్ ఉపాధ్యక్షులు రెడ్డి వీర రాజేంద్రకుమార్ మాట్లాడుతూ సంస్థ రోజువారీ కార్యకలాపాలతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. మేనేజర్ చీమలకొండ గంగాధరం రక్తదాన శిబిరం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కేసిబిఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య, ఒబిలిశెట్టి బుచ్చిరాజు శివ బాలయోగి, కేసిబిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నులిపురుగులు నిర్మూలించాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: జాతీయ నులిపురుగుల నిర్మూలన దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య పరిధిలో గౌరీపట్నం జడ్పీ హైస్కూల్లో సోమవారం గౌరీపట్నం వైద్యాధికారి డాక్టర్ జె సతీష్ ప్రారంభించారు శరీరంలో నులిపురుగులు ఉండటం వల్ల విద్యార్థులకు రక్తహీనత పోషకాహారం ఆకలి మందగించడం నీరసం , ఆందోళన, కడుపు నొప్పి, వాంతులు విరోచనాలు వంటి ఇబ్బందులు వస్తాయని డాక్టర్ సతీష్ వివరించారు ప్రతి విద్యార్థి 6 నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ 400 ఎంజి టాబ్లెట్‌ను తీసుకోవడం వల్ల రక్తహీనత నివారిస్తుందన్నారు. పోషకాలు గ్రోత్ పెరుగుతుందని విద్యార్థులకు చదువుపై ఏకాగ్రత నేర్చుకునే సామర్థ్యం పెంచుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోఅన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోలు మాత్రలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. గౌరీపట్నం పీ హెచ్ సి పరిధిలో 4 4 స్కూల్స్‌లో పిల్లలకు సోమవారం 3943 మందికి ఆల్బర్ట్ జోలు మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి ఈ నెల 17న ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో

సిహెచ్ఓ శ్రీకృష్ణుడు హెల్త్ సూపర్వైజర్ వి అశోక్ ఆరోగ్య సిబ్బంది ఆశ అంగన్వాడీ కార్యకర్తలు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు. అదేవిధంగా దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎనిమిది వేల 232 మందికి గాను 7 వేల 985 మంది పిల్లలకు ఆల్బమ్ జోల్ మాత్రలు అందించడం జరిగిందని దేవరపల్లి వైద్యాధికారి డి సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి హెచ్ ఎన్ పి విజయలక్ష్మి హెచ్ వి ఎం దుర్గా ఏఎన్ఎంలు ఆశలు అంగనవాడి సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి ప్రశాంతి సిహెచ్ఓ డి సంజీవ్ హెచ్ ఈ టి నాగరాజు ఈ పద్మ కుమారి ఎమ్మెల్యే హెచ్ పీ లు ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - గండేపల్లి : ప్రతి ఆరు నెలలకు ఒకసారి 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రలు మింగించాలని తద్వారా పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని డాక్టర్ కే నరేష్ అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా మండల కేంద్రమైన గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గ్రామాలలో ఉన్నటువంటి 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఆల్బెండజోల్ మాత్ర 400 మి.గ్రా వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అంగన్వాడీ కేంద్రంలు, ప్రాథమిక, ఉన్నత, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో వేయడం జరిగిందన్నారు. అంగన్వాడీలలో గల పిల్లలు 1046కు గాను 994, పాఠశాల విద్యార్థులు 3092కు గాను 2968 మందికి వేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికార్య కేంద్ర సూపర్వైజర్లు, ఎంఎల్ఓహెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు, టీచర్లు, అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్ సీవీ రామన్‌కు ద బెస్ట్ స్కూల్ అవార్డ్

విశాలాంధ్ర-అమలాపురం: ప్రతిష్టాత్మక ఒలింపియాడ్ పరీక్షల నిర్వహణ సంస్థ సుచిరిండియా ఫౌండేషన్ వారు సర్ సివి రామన్ పాఠశాలను ద బెస్ట్ స్కూల్-2024 అవార్డు (క్షేత్రాలయ పురస్కార్‌కి) గ్రహీతగా ప్రకటించారు. ఈనెల 16 ఆదివారం లలిత కళా తోరణం ఆడిటోరియం హైదరాబాదులో జరిగే అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ద బెస్ట్ స్కూల్ అవార్డు పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు సుచిరిండియా ఫౌండేషన్ నిర్వాహకుల నుంచి అందుకోనున్నారు. సుచిరిండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో సర్ సివి రామన్ పాఠశాల విద్యార్థులు ఎ దానిష్ స్టేట్ 1st ర్యాంక్, జి మణికంఠ స్టేట్ 4th ర్యాంక్, జి సంజన స్టేట్ 4th ర్యాంక్ సాధించారు, సర్ సివి రామన్ పాఠశాలకు వరుసగా మూడోసారి ద బెస్ట్ స్కూల్ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని డైరెక్టర్ వేణుగోపాలరావు తెలియజేశారు. ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను డైరెక్టర్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాస్ రావు, వైస్ ప్రిన్సిపల్ కే పెద్దిరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉగాదికి సీఆర్‌సీలో నాటిక పోటీలు

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం సిఆర్‌సి కాటన్ కళ పరిషత్‌లు ఉగాదికి నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సిఆర్‌సి అధ్యక్షులు తాడి నాగ మోహన్ రెడ్డి తెలిపారు. మార్చి 30, 31, ఏప్రిల్ 1,2, తేదీలలో ఈ నాటిక పోటీలు సీఆర్‌సీలో నిర్వహిస్తామన్నారు. నాటక పోటీలను స్థానిక శాసనసభ్యులు బండ సత్యానందరావు ప్రారంభిస్తారని, నాలుగు రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కళాకారులు సుమారు 7 నాటికలు ప్రదర్శిస్తానన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామ న్నారు. ఉగాది రోజున శాసనసభ్యులు బండారు సత్యానందరావు సినీ నటులతో, రావులపాలెం పోలీస్ స్టేషన్ వద్ద వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్సి రూపశిల్పి విక్టర్ వెంకటరెడ్డి, కర్రీ అశోక్ రెడ్డి, చిన్నం తేజ రెడ్డి, పలివెల త్రిమూర్తులు, సిఆర్‌సి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర – గండేపల్లి : ఆదిత్య యూనివర్సిటీలో గల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నులి పురుగు నియంత్రణ మాత్రలు పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. పిల్లల కడుపులో నులిపురుగులు చేరి భరించలేని కడుపునొప్పి, జ్వరం, వాంతులు, విరేచనాలు, రక్తహీనత మొదలగు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి అందుకే పిల్లలకు నులి పురుగు నియంత్రణ కొరకు తప్పని సరిగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని వైద్యుల సలహా సూచన మేరకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం హెల్త్ ఆఫీసర్ డా హరిత మాట్లాడుతూ కాలనుగుణంగా ఈ టాబ్లెట్స్ వేసుకోవాలి అని చెప్పారు. డీన్ క్యాంపస్ లైఫ్ మేనేజ్మెంట్ ప్రొ వి సత్యనారాయణ, అసోసియేట్ డీన్ ఫ్రెష్ మెన్ ఇంజనీరింగ్ డా ఏ వాసతి తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు తగిన జాగ్రత్తలు

విశాలాంధ్ర – ఆలమూరు : బాలల్లో శారీరక క్షీణతకు కారణమయ్యే నులిపురుగుల నివారణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పెదపళ్ల పీహెచ్సీ వైద్యాధికారి డా సాయి కిషోర్ సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం పెదపళ్ళ, చొప్పెళ్ళ పిహెచ్సి పరిధిలోని అన్ని పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర – ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి ఈ ప్రాంతానికి విచ్చేసిన భక్తుల తాకిడి ఆలయానికి అధికమైంది. స్వామివారి క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. సందర్భంగా స్వామివారి వసంత మండపంలో కళ్యాణం, అష్టోత్తర పూజలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి ఏలూరు వాస్తవ్యులు సత్తి పూర్ణచంద్రారెడ్డి, కుటుంబ సభ్యులు రూ. 2,01,000లు అందజేశారు. వీరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు, సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు వర్మ స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర – గోపాలపురం : సత్య సాయి మంచినీటి పథకం కార్మికులకు 7 నెలల జీతాలు, పెండింగ్ పీఎఫ్ ఈఎస్ఐ చెల్లించాలని ఆ పథకం అధ్యక్ష కార్యదర్శులు జి. శివ సత్యనారాయణ, ఆచంట సత్యనారాయణ డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల కాంట్రాక్టర్ అధికారుల నిరంకుశ వైఖరి విడనాడాలని కోరుతూ సోమవారం గోపాలపురం సత్యసాయిబాబా పంపు హౌస్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ లక్షలాది మందికి శ్రీ సత్య సాయి బాబా డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు ద్వారా గోదావరి శుద్ధ జలాలను అందిస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తూ గత ఏడు నెలలుగా జీతాలు లేకపోయినా పనిచేస్తున్న కార్మికులను జీతాలు ఇవ్వాలని, ఇటీవల ఏలూరు కలెక్టర్‌కి ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక ద్వారా జీతాల గురించి ఫిర్యాదు చేయగా సంబంధిత డిపార్ట్మెంట్, కాంట్రాక్టర్ కార్మికులను జీతాలు చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెండర్ అగ్రిమెంట్ ప్రకారం ప్రభుత్వం ఇచ్చే బిల్లులతో సంబంధం లేకుండా సంబంధిత కాంట్రాక్టర్ ప్రతి నెల జీతాలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ కట్టాలని నిబంధన ఉన్న సంబంధిత కాంట్రాక్టర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అధికారులు కాంట్రాక్టర్ పట్ల ఉదారత చూపించడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. దీనిపై అధికారులు కాంట్రాక్టర్‌తో మాట్లాడి కార్మికులకు జీతాలు ఇప్పించి ప్రాజెక్టు నిర్వీర్యం కాకుండా సక్రమంగా కొనసాగేటట్లు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జి శివ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆచంట సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ బొంత బాబు వరప్రసాద్, చాదరాశి పోసి బాబు, సహాయ కార్యదర్శి రవీంద్ర, యూనియన్ సభ్యులు దాసరి రవి, పుచ్చకాయల ప్రసాద్, వార రేగులయ్య అల్లు రాజు, బాబు భాస్కర్, కార్మికులు పాల్గొన్నారు.

లాస్యకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర – అమలాపురం : ఇటీవల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామానికి చెందిన చిన్నారి కేతా లాస్య(5) ఇంటి మీద ఆడుకుంటున్న సమయంలో విద్యుత్ తీగలు తగలడంతో ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు పాలవడం అందరికీ విధితమే. చిన్నారి లాస్య విద్యుత్ ప్రమాదంలో తీవ్ర గాయాలైన విషయం తెలవడంతో హైదరాబాద్ జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గుత్తుల మీరాకుమార్, దుర్గలక్ష్మి దంపతులు, ట్రస్ట్ సభ్యులు స్పందించి తక్షణ సహాయం కింద ఐదు వేలు సహాయం చేసి మరింత ట్రస్ట్ ద్వారా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం చిన్నారి లాస్యకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స అందించే క్రమంలో ఇన్ఫెక్షన్ కావడంతో చేతిని తొలగించవలసి వచ్చింది. దీంతో కుటుంబీకులు తల్లడిల్లిపోయారు. విషయం తెలుసుకున్న అధ్యక్షులు గుత్తుల మీరాకుమార్ రూ.యాభై వేలు, అలాగే ట్రస్ట్ తరపున జరిగిన విషయం సోషల్ మీడియాలలో తెలపగా సంఘీయుల వద్ద నుంచి జీఎంకే ట్రస్టు ద్వారా కార్యదర్శి పిల్లి నాగబాబు సేకరించిన యాభై వేల రూపాయలను కాకినాడ పరిసర ప్రాంతాల్లోని శెట్టిబలిజ కుటుంబ సభ్యుల అందుబాటులో ఉన్న అందరి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న చికిత్స వివరాలను తెలుసుకొని చిన్నారి కేతా లాస్య పేరు మీద లక్ష రూపాయలు డిపాజిట్ చేయాలని చిన్నారి లాస్య కుటుంబ సభ్యులకు అధ్యక్షులు గుత్తుల మీరాకుమార్ దంపతులు అందించడం జరిగింది.

ఆదిత్య యూనివర్సిటీకి 'ఎ ఎ' గ్రేడ్

విశాలాంధ్ర – గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఎన్పిటిఇఎల్ పరీక్షల్లో విశేష ప్రతిభను చూపడంతో 'ఎ ఎ' గ్రేడ్ సాధించిందని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎన్పిటిఇఎల్ నిర్వహించిన ఆన్లైన్ కోర్సులలో విద్యార్థులు చూపించిన ప్రతిభ ఆధారంగా ఆదిత్య యూనివర్సిటీకి అఖిల భారత స్థాయిలో 'ఎ ఎ' గ్రేడ్, 6600 కాలేజీలలో 82వ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. ఎన్పిటిఇఎల్ లోకల్ చాప్టర్ కో ఆర్డినేటర్ మరియు చీఫ్ లైబ్రేరియన్ కె అశోక్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో 40 మంది ఆదిత్య విద్యార్థులు టాపర్స్‌గా నిలిచారు అని, టాపర్స్‌కి దేశంలోని వివిధ ఐఐటిలలో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్పిటిఇఎల్ పరీక్షల్లో 'ఎ ఎ' గ్రేడ్ సాధించడం పట్ల ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ డా ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ, రిజిస్ట్రార్ డా జి సురేష్ వివిధ విభాగాల డీన్‌లు ఆనందం వ్యక్తం చేస్తూ..విజేతలైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

టీవీలో భారత ప్రధాని మోదీ పరీక్ష పే చర్చా

విశాలాంధ్ర – కాకినాడ రూరల్ : దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ పరీక్ష పే చర్చా కార్యక్రమాన్ని విద్యార్థులతో వారి యొక్క అనుభవాలను పరీక్షా సమయంలో వారు ఎదుర్కొంటున్న ఒత్తిడి అలాగే వారు సాధించిన మార్కులు ఎన్ని వచ్చినప్పటికీ పోటీ తత్వంలో ఏ విధంగా మెలగాలి. విద్యార్థులు అనేక రాష్ట్రాల నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రశ్నలను కూడా ప్రధాని మోదీకి సంధించడం జరిగింది. అయితే ప్రధాని మోదీ తన అనుభవాన్ని అంతటినీ రంగరించి వారి యొక్క పరీక్షా సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను అలాగే ఆరోగ్యపరమైన, వాతావరణ పరమైన, మార్కులు పరంగా ఒత్తిడి తట్టుకుని ఏ విధంగా వ్యవహరించాలి అలాగే ప్రకృతితో మనం మమేకం అవ్వాలని ఉదయాన్నే లేవగానే ఈ భూమాతకి నమస్కరించి మన దినచర్య ప్రారంభించాలని అలాగే మనం యోగా లాంటి ప్రాణాయామం లాంటి చేయడం ద్వారా మనలో మరింత ఆత్మ విశ్వాసము పెరుగుతుందని తద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని అనేక విషయాలపై వారికి అవగాహన కలిగించి జీవితంలో ముందుకు ఏ విధంగా సాగాలని విషయాలపై సవివరంగా చర్చించి మీకు ఎవరో ఒకరు ఆదర్శవంతులు మిమ్మల్ని ముందుకు నడిపించే వాళ్లైన, తల్లిదండ్రులైనా మీకు మోటివేటర్స్ అలాగే నాకు ఈ దేశంలో 140 కోట్ల మంది ప్రజలు నా యొక్క మోటివేటర్స్‌గా తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని కాకినాడ రూరల్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నందూరి సత్తిబాబు ఆధ్వర్యంలో పండూరు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో వీక్షించడం జరిగింది. కార్యక్రమానికి పార్లమెంట్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బొలిశెట్టి రామకృష్ణ, నక్క రాజు, పల్లా ముత్తారావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర – అనపర్తి : హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్ వర్చువల్ సినిమాటోగ్రాఫర్ బొమ్మిశెట్టి జగదీష్ జన్మదినోత్సవం పురస్కరించుకుని రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద దివ్యాంగ కుటుంబాలకు 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక రైజింగ్ హాండ్స్ ఫర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తిలో నివాసం ఉంటున్న నిరుపేద దివ్యాంగుల కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేతలి నారాయణ రెడ్డి, డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి, కోస్నాంద్రరెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మి గణపతిని దర్శించుకున్న మనోజ్ దంపతులు

విశాలాంధ్ర – అనపర్తి : ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమారుడు మనోజ్‌రెడ్డి సుమేఘరెడ్డి దంపతులు లక్ష్మీ గణపతి స్వామిని దర్శించుకున్నారు. సోమవారం బిక్కవోలు శ్రీ లక్ష్మి గణపతి స్వామి దేవస్థానంలో నూతన దంపతులు మనోజ్‌రెడ్డి సుమేఘ దంపతులు దర్శించుకుని అనంతరం శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ పార్వతి సమేత గోలింగేశ్వర స్వామిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వాదం పొందారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, ప్రముఖ పారిశ్రామి కవేత్త ఆవుల శ్రీగిరి ప్రకాష్‌రెడ్డి సుమ దంపతులు పాల్గొన్నారు.

అల్బెండజోల్‌తో నులిపురుగుల నివారణ

విశాలాంధ్ర – నిడదవోలు : ప్రతీ ఆరు నెలలకో ఒకసారి అల్బెండజోలు మాత్రలు తీసుకొనుట ద్వారా ప్రేగులలో ఉన్న నులిపురుగులును నివారించవచ్చునని తద్వారా పిల్లలు రక్త హీనత బారిన పడకుండా కాపాడుకోవచ్చునని తాడిమళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఆంధ్రూ అన్నారు. తాడిమళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బాల బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. స్థానిక పాఠశాలలో నిర్వహించిన నులిపురుగుల నివారణ కార్యక్ర మంలో పాల్గొన్న డా॥ ఆంధ్రూ మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మందులు వేసుకోవడం ద్వారా పోషకాలను సక్రమంగా శరీరము గ్రహించి, అవసరమైన పోషకాలను శరీరానికి అందించడంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. వైద్యాధికారిణి డా. ఆశలత మాట్లాడుతూ పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తరచుగా చేతులు కడుగుకోవాల న్నారు. తాడిమళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 19 పాఠశాలలు,19,అంగన్వాడీ కేంద్రాలలోని 3310 మంది పిల్లలకు గాను 3018 మంది పిల్లలకు ఈ మాత్రలు వేయుట జరిగిందన్నారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యా యులు వి సూర్య నారాయణ శాస్త్రి, వైద్య సిబ్బంది ఎంపి హెచ్ఈఓ దేవదాస్, పీహెచ్ఎన్ ఏమేలియమ్మ, పీఎంఓఓ ప్రసన్నకుమార్, హెచ్.వి రత్నమ్మ, ఏఎన్ఎం రాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

విశాలాంధ్ర - అమలాపురం : శివారు భూములకు సాగునీటి ఎద్దడి తలెత్తకుండా కాలువలు, డ్రైన్లపై అవసరమైన చోట్ల క్రాస్ బండ్లు ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ అమలాపురం కలెక్టరేట్ నుంచి జిల్లాస్థాయి అధికారులతో కలిసి తహసీల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అనేక అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ రబీ సీజన్లో జిల్లాలో శివారు భూములకు సాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చోట్ల కాలువలు, డ్రైయిన్లపై క్రాస్ బండ్లు ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఫిబ్రవరి 14 లోపు నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని..ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిష్కరించే అంశంపై నాలుగు పారామీటర్ల ఆధారంగా జిల్లాకు ప్రతినెలా ర్యాంకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతినెల ఎన్ని ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు, స్వీకరించిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించడం, నాణ్యతతో పరిష్కరించడం, ప్రజా ప్రతినిధులు ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఎలా పరిష్కరిస్తున్నారు అనే అంశాలను పరిగణలోకి తీసుకొని పనితీరు ఆధారంగా ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, వీఐపీల నుంచి వచ్చే ఫిర్యాదులను సంబంధిత శాఖల జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. రెండు వారాల లోపు ప్రతి ఒక్క శాఖ పని తీరు మెరుగుపరచుకోవాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో అందిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించా లన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా 17 గ్రామాలలో నిర్వహిస్తున్న రీ సర్వేను ఫిబ్రవరి 20 లోపు పూర్తి చేయాలన్నారు. గతంలో సరిహద్దు రాళ్లపై ముద్రించిన చిత్రాలను చెరిపి వేసే ప్రక్రియకు నిధులు కేటాయించడం జరిగిందని సంబంధిత ప్రక్రియను ఈనెల 20 లోపు పూర్తిచేయాలని తహసిల్దార్లు సర్వే అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 22 మండలాలలో ఆక్వా, ఆక్వాయేతర జోన్లలో ఉన్న చెరువులను రెవెన్యూ, మత్స్యశాఖ సంయుక్తంగా సర్వే నిర్వహించి ఆక్వా జోన్ మ్యాపులను ఈ నెల 20 లోపు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 నిర్మాణంలో భాగంగా మండల, జిల్లా స్థాయి విజన్ మరియు కార్యచరణ ప్రణాళికను రూపొందించడం జరిగింది.. నూతనంగా నియోజకవర్గస్థాయి విజన్ ప్లాన్ రూపొందించ చాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఐదుమంది సచివాలయ సిబ్బంది, ఒక ప్రత్యేక నిపుణులు కలిసి ప్రజా ప్రతినిధుల సలహాలు తీసుకొని 2047 విజన్ ప్లాన్‌లోని పది సూత్రాలు ప్రతిబింబించేలా జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ఒక విజన్ ప్లాన్‌ను రూపొందించాలన్నారు. రైతు బజార్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి, అమలాపురం కొత్తపేట రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అధికారులు కే మాధవి, పి శ్రీకర్, డి అఖిల, పిడి డిఆర్డిఏ డాక్టర్ శివ శంకర ప్రసాద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల శిబిరంపై దాడి.. 19 మంది అరెస్టు

విశాలాంధ్ర - తాళ్లరేవు : కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం కోరింగ పోలీస్ స్టేషన్ పరిధిలో జి వేమవరం గ్రామంలో ఆదివారం రాత్రి కోడిపందాల శిబిరంపై కాకినాడ ఏఎస్పీ ఆధ్వర్యంలో దాడిచేసి 19 మందిని అరెస్టుచేసి, రు.9,87,000 నగదు, 112 పందెపు కోళ్లు, 5 కార్లు, 21 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్, ఐపీఎస్, ఆదేశాలతో, కాకినాడ ఎస్‌డీపీవో, ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం రాత్రి కోడి పందాలు ఆడుతున్న వారిపై దాడిచేసి 119 మందిని అరెస్టు చేసారు. కోరింగ పోలీస్ స్టేషన్ పరిధిలో జి వేమవరం గ్రామంలో పెంకె రాంబాబు, చొల్లంగి రాంబాబు మామిడి తోటల్లో కోడి పందాలు ఆడుతున్న వారిపై, కోరింగ ఎస్సై సత్యనారాయణ, స్టేషన్ సిబ్బంది, కాకినాడ రూరల్ సిబ్బంది స్పెషల్ పార్టీతో దాడి చేసి, 119 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కోరింగ ఎస్సై సత్యనారాయణ, ముద్దాయిలు, కోళ్లు, నగదును ఛార్జ్ షీట్‌తో గౌరవ కోర్టులో ప్రవేశ పెట్టనున్నట్లు తెలియజేశారు.

పనుల్లో నాణ్యత పరిశీలించాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర - జగ్గంపేట : గ్రామాల్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించి, పనుల్లో నాణ్యతను పరిశీలించాలని ఎంపిడిఓ ఏవిఎస్ చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌ను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ నిధులతో పంచాయతీ రాజ్ ద్వారా జరుగుతున్న సీసీ రోడ్ల పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రోడ్లు పూర్తయ్యాక గడ్డి వేసి నీటితో తడిపించాలన్నారు. మినీ గోకులం షెడ్ల నిర్మాణాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమా వేశంలో పంచాయతీరాజ్ ఏఈ నారాయణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాంజీ, ఉపాధి హామీ ఏపిఓ కృష్ణంరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

నగలు దుకాణంలో చోరీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక మెయిన్ రోడ్డు బాలాజీ చౌక్ సమీపంలో గల సిద్ధనాద్ జ్యువెలర్స్ నగల దుకాణంలో ఆదివారం రాత్రి దుకాణం వెనుక వైపు ఉన్న 9 అంగుళాల గొడను కటింగ్ మెషీన్‌తో కట్ చేసి లోపలకు చొరబడి చోరీకి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే ఏలేశ్వరం పట్టణంలో మహారాష్ట్రకు చెందిన జి శివాజీ అనే వ్యక్తి, 22 సంవత్సరాలుగా నివాసముంటూ బంగారం, వెండి వ్యాపారం నిర్వహిస్తున్నారు. అయితే శివాజీ ఈ షాప్‌ని గత సంవత్సరం డిసెంబర్ 14న నూతన దుకాణం ఏర్పాటు చేసుకుని వ్యాపారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో శివాజీ నిర్వహిస్తున్న సిద్ధనాథ్ జ్యువెలరీ దుకాణంను ఎప్పటిలానే సోమవారం ఉదయం యధావిధిగా ఉదయం 9:30 గంటలకు షాపు తెరిచి చూడగా ఆ షాపుకు వెనుక భాగంలో దొంగలు కన్నం వేసి షాపులో ఉన్న లాకర్లను తెరిచే ప్రయత్నం చేశారు. అయితే ఆ లాకర్లో చిన్న లాకర్ ఓపెన్ చేసి దానిలో ఉన్న 30 కేజీల వెండి సుమారు రూ.25 లక్షల విలువ ఉంటాయని, అలాగే 60 గ్రాముల బంగారు నగలు సుమారు రూ.5 లక్షలు విలువఉంటాయని అవి చోరీకి గురికాగా, పెద్ద లాకరు ఓపెన్ చేయడం వారికి సాధ్యం కాలేదని అన్నారు. షాపులో ఏర్పాటుచేసిన అరల్లో ఉన్న సుమారు 20 వెండి గ్లాసులు, మరో కంచంతో పాటు లక్ష రూపాయలు విలువ ఉంటాయని ఆయన ఆవేదన చెందుతూ వెల్లడించారు. షాపులో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, వాటికి సంబంధించిన హార్డ్ డిస్క్ ను దొంగలించారని, షాప్ యజమాని శివాజీ వెల్లడించారు. తాను ఉదయం షాపు తెరిచి పూజ చేసుకునేందుకు వెళ్ళగా ఈ దొంగతనం జరిగినట్లు గుర్తించానని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. తాను ఫిర్యాదు చేసిన వెంటనే ప్రత్తిపాడు సిఐ పి సూర్య అప్పారావు, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, సంఘటన స్థలాన్ని చేరుకుని చోరీ జరిగిన విషయాలను షాపు యజమాని అడిగి తెలుసుకుని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. అలాగే డాగ్స్ స్క్వాడ్‌ని రప్పించి, సంఘటన స్థలానికి తీసుకుని వెళ్లి పరిశీలించగా షాప్‌కి వెనుకన ఉన్న తిమ్మరాజు చెరువు ప్రధాన కాలువ వరకు వెళ్లి నీరు ఉండడం వల్ల అక్కడి నుండి వెనుతిరిగినట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత స్వాగతం

విశాలాంధ్ర ఏలూరు: తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత సోమవారం ఏలూరు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకురాలు కె.సునీతకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వెట్రిసెల్వి మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీల కురాలు కె.సునీతను జిల్లా ఎస్.పి. కె.పి.ఎస్ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నామినేషన్ల దాఖలు, తదితర అంశాల ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,జిల్లా ఎస్ కె.పి.ఎస్ కిషోర్‌లను ఆమె అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్ వారితో పాటు ఉన్నారు.

వినూత్న ఆవిష్కరణలకు కేంద్ర బిందువు 'ఎన్ఐటి'

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అంటే ఒక విద్యా సంస్థ మాత్రమే కాదని, పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలకు కేంద్ర బిందువు అని ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు తెలిపారు. నిట్ ప్రాంగణంలోని సర్వేపల్లి రాధాకృష్ణన్ భవన సముదాయంలో భారత ప్రభుత్వ ఆధీనంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (డిఎస్ఐఆర్) రూ 7.50 కోట్ల ఆర్థిక సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన డిఎస్ఐఆర్ -కామన్ రీసెర్చ్ టెక్నాలజీ డెవలప్మెంట్ హబ్‌ను ఆయన ప్రారంభించారు. ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి. రమణారావు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పునరుత్పాదక శక్తి వనరులు, విద్యుత్ రంగాల్లో ఆవిష్కర్తలు నాణ్యమైన పరిశోధనలు చేపట్టాలన్నారు. రూ 7.50 కోట్ల ప్రాజెక్ట్ ను ఏపీ నిట్‌కి తీసుకురావటానికి కృషి చేసిన ఆచార్యులు డాక్టర్ సందీప్, డాక్టర్ శంకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (డిఎస్ఐఆర్) శాస్త్రవేత్త -జీ, కామన్ రీసెర్చ్ టెక్నాలజీ డెవలప్మెంట్ హబ్ (సిఆర్టిడిహెచ్, న్యూ ఢిల్లీ) విభాగాధిపతి డాక్టర్ విపిన్ సి శుక్లా మాట్లాడుతూ దేశంలో సింహభాగం వ్యాపారాలను నిర్వహించేది సూక్ష్మ, చిన్న మధ్య తరగతి పరిశ్రమలేనని,అవి మరింత పురోగతి సాధించేలా ప్రోత్సహించడమే ఈ హబ్ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ జీఆర్కే.శాస్త్రి, డిఎస్ఐఆర్ (న్యూ ఢిల్లీ) శాస్త్రవేత్తలు డాక్టర్ కైలాష్ పెట్కర్, డాక్టర్ రంజిత్ భైర్వా మాట్లాడుతూ డిఎస్ఐఆర్ హబ్ ప్రాధాన్యత, హబ్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రాజెక్టు ఆఫీసర్లు, ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ పి.శంకర్ మాట్లాడుతూ ఏపీ నిట్ లో ఏర్పాటుచేసిన ఈ హబ్ దేశంలో 18వది, ఎన్ఐటీల్లో మొట్టమొదటిదని తెలిపారు. ప్రొఫెసర్ రమణారావు, శాస్త్రవేత్తలు కైలాస్ పెట్కర్, రంజిత్ భైర్వాను ఆచార్యులు శాలువా, జ్ఞాపికలతో సత్కరిం చారు. ముందుగా డైరెక్టర్, డిఎస్ఐఆర్ శాస్త్రవేత్తలు హబ్‌ను పరిశీలించి పరిశోధన పరికరాల పనితీరును అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీబి వీరేష్ కుమార్, విభాగాధిపతులు డాక్టర్ టి.రమేష్, డాక్టర్ రఫీ మహమ్మద్, డాక్టర్ వినోత్ కుమార్ రాజా, ఆచార్యులు డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ శ్రీకాంత్ అల్లంశెట్టి, డాక్టర్ గుర్రాల కిరణ్ కుమార్ పాల్గొన్నారు.